AP POSTAL H/RMY/101/2018-20

కోస్తా ఎన్‌కౌంటర్

తెలుగు దినపత్రిక

సంపుటి : 3 సంచిక : 225 | శుక్రవారం, జనవరి 25, 2019 | Contact : 8919754345 | costaencounter@gmail.com | Costaencounterofficial | పేజీలు : 4 | వెల : 3/-

Published from Rajamahendravaram, Circulated in East, West Godavari, Vijayawada, Guntur, Visakhapatnam & Srikakulam






రాజకీయం.. నోట్ల కట్టల వాసనతో నిండిపోతోంది. ప్రజా సేవ స్థానంలో.. స్వార్ధ ప్రయోజనాలు, ఆశ్రిత పక్షపాతం వచ్చి చేరాయి. ప్రజా స్వామ్యాన్ని గేలి చేస్తూ.. ధన స్వామ్యం కర్ర పెత్తనం చెలాయిస్తుంటే సామాన్య భారతీయులు చేష్టలుడిగి చూస్తున్నారు. మొత్తంగా ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసేలా రాజకీయం వ్యాపారమయంగా మారిపోయింది. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలపై కోస్తాఎన్‌కౌంటర్ ప్రత్యేక కథనం..

కోటీశ్వరుల రాజకీయం



- సేవా భావం స్థానంలో వ్యాపార దృక్పథం
- ప్రధాన రాజకీయ పార్టీల్లో బడా బాబుల రాజ్యం
- చట్ట సభల్లో ధన స్వామ్యానిదే పెత్తనం
- ప్రజాస్వామ్యం ముసుగులో ఓటుకు ఘోరి
- రూపాంతరం చెందుతున్న రాజ్యాంగ వ్యవస్థలు

కోస్తాఎన్‌కంటర్ ప్రత్యేక ప్రతినిధి, రాజమహేంద్రవరం :
భారత దేశంలో 90 శాతం మంది సామాన్య మధ్య తరగతి ప్రజలే. వీరందరినీ పాలించే పాలకులు మాత్రం.. ధన స్వామ్యం నిలువెల్ల ఆవహించిన బడాబాబులు. నిరుపేదల కష్టాలు.. మధ్య తరగతి ప్రజల జీవన పోరాటాలు భారతావనిలో ప్రజాస్వామ్యాన్ని నిలదీస్తున్న ప్రశ్నలు. స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్ధాలు కావొస్తున్నా ఇంకా మన దేశంలో పేదరికం వికృత నాట్యం చేస్తూనే ఉంది. సామాన్య మధ్య తరగతి కుటుంబాలను సమస్యల విషవలయాలు చుట్టుముడుతూనే ఉన్నాయి. కూడు గూడు గుడ్డ.. విద్య, వైద్యం, ఆరోగ్యం దేశ పౌరులందరికీ ప్రభుత్వాలు, పాలకులు తప్పనిసరిగా కల్పించాల్సిన సౌకర్యాలు. అయితే వీటి నుంచి - మిగతా 2లో..



కాపు రిజర్వేషన్లపై ఆపార్టీల వైఖరేంటి

కోస్తాఎన్‌కౌంటర్, అమరావతి :
చేతకాని వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉండాలనేది తెలంగాణ సీఎం కేసీఆర్ కోరిక అని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు ఆరోపించారు. తెలంగాణలో తన చేతకానితనం ఎక్కడ బయటపడుతుందో అని కేసీఆర్ భయపడుతున్నారని సీఎం వ్యాఖ్యానించారు. త్వరలో వైకాపా అధ్యక్షుడు జగన్ గ ృహ ప్రవేశానికి కేసీఆర్ ముఖ్యఅతిథిగా వస్తుండటాన్ని చంద్రబాబు ఎద్దేవా చేశారు. 'ఎలక్షన్ మిషన్-2019'లో భాగంగా తెదేపా నేతలతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు.

కేసుల మాఫీ కోసం మోదీతో..
డబ్బు కోసం కేసీఆర్‌తో..

భాజపా కాపు రిజర్వేషన్లను నిందిస్తుంటే.. వైకాపా కూడా వాటిని అడ్డుకుంటోందని చంద్రబాబు మండిపడ్డారు. దీనిపై ఇరుపార్టీల వైఖరేంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లపై రాష్ట్రానికి అధికారం లేదంటున్నారని.. తాము కాపులకు 5శాతం రిజర్వేషన్లు ఇస్తే ఆ రెండు పార్టీలకు కలిగిన బాధేంటో చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఏదీ జరగకూడదు.. ఎవరూ సంతోషంగా ఉండకూడదనేది భాజపా, వైకాపా లక్ష్యమని దుయ్యబట్టారు. తద్వారా రాజకీయ లబ్ధి పొందాలనేదే ఇరు పార్టీల ఉమ్మడి అజెండా అని ఆయన ఆరోపించారు. కాపు - మిగతా 2లో..



చంపేస్తామంటూ బెదిరింపులు

- వంగవీటి రాధా

కోస్తాఎన్‌కౌంటర్, విజయవాడ :
వైసిపిలో చాలా అవమానాలు ఎదుర్కొన్నానని మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ అన్నారు. ఈ అవమానాలు వేరెవరికీ జరగకూడదన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తన తండ్రి అభిమానులను సంతృప్తి పరిచేందుకే ఆయన విగ్రహావిష్కరణకు వెళ్లానన్నారు. విగ్రహావిష్కరణకు - మిగతా 2లో..

చంద్రబాబు నాయకత్వంలో.. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి

డిప్యూటీ సీఎం చినరాజప్ప





కోస్తా ఎన్ కౌంటర్, కపిలేశ్వరపురం :
సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి దిశగా సాగుతుందని డిప్యూటీ సిఎం, రాష్ట్ర హోం శాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రమణ్యం పేర్కొన్నారు. మండలంలోని కపిలేశ్వరపురంలో సుమారు రూ 4 33 50 లక్షలతో నిర్మించిన 30 పడకల ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి భవనం ప్రారంభో త్సవ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రం లో బడ్జెట్ లో ఉన్న రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. పింఛన్లు - మిగతా 2లో..



29న వైసిపి మహిళా స్వరం

కోస్తా ఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం ప్రతినిధి :
వైస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యాన జనవరి 29న మధ్యాహ్నం రెండున్నర గంటలకు మహిళా స్వరం పేరిట భారీ సభను నిర్వహిస్తున్నట్లు వైకాపా సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, పార్టీ మహిళా విభాగం నేతలు పి శ్రీలక్ష్మి,నల్లమిల్లి కాంతమ్మ,మార్తి లక్ష్మి, పోలు విజయలక్ష్మి చెప్పారు. రాజమండ్రి వైకాపా కార్యాలయంలో ఎమ్మెల్సీ పిల్లి సుభాష్ చంద్రబోస్,నగర పార్టీ కో ఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు, నగర పార్టీ అధ్యక్షుడు నందెపు శ్రీనివాస్, పార్లమెంట్ నియోజక వర్గ కో ఆర్డినేటర్ మార్గాని భరత్ రామ్ , వైకాపా ఫ్లోర్ లీడర్ మేడపాటి షర్మిల రెడ్డి,కార్పొరేటర్ పిల్లి నిర్మల,నిరీక్షణ జేమ్స్ తదితరులతో కల్సి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో - మిగతా 2లో..



గోరంట్ల అవినీతిపై ఆధారాలు

- బయటపెట్టడానికి సిద్ధం
- యర్రా వేణు రాజకీయ వ్యభిచారి
- బిజెపి అర్బన్ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు

కోస్తా ఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం సిటీ :
నీతి,నిజాయితీలతో రాజకీయాల్లో కొనసాగుతున్న ఎమ్మెల్సీ సోము వీర్రాజుపై ఇష్టారీతిగా మాట్లాడితే సహించేది లేదని బిజెపి అర్బన్ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు పేర్కొన్నారు.రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, శాఫ్ డైరెక్టర్ యర్రావేణు గోపాలరాయుళ్ళపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గురువారం రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో దత్తు మాట్లాడుతూ గోరంట్ల అవినీతికి సంబంధించి తమ వద్ద ఆధారాలున్నాయని వాటిని బయట పెట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. చెరువులను తవ్వి మట్టి అమ్ముకున్న చరిత్ర గోరంట్లదని ఆరోపించారు. రాజకీయాల్లో సోము వీర్రాజు ముందు గోరంట్ల జూనియర్‌గానే తాము పరిగణిస్తామన్నారు. పదవుల్లో ఉన్నా..లేకపోయినా సోము వీర్రాజు ఒకేలా ఉన్నారని తెలిపారు. గోరంట్ల అవినీతి అందరికీ తెలిసిందేనన్నారు. శాఫ్ డైరెక్టర్ యర్రావేణుగోపాలరాయుడు విలువలు లేకుండా పచ్చి రాజకీయ వ్యభిచారిలా మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలుగుదేశం విసిరే బిస్కట్లకు - మిగతా 2లో..

ఓఎన్‌జిసిలో.. సిఎస్-137 క్యూరీ మిస్టరీ - 2



- కృష్ణాజిల్లా కలిదిండిలో దొరికిన రేడియో ధార్మిక పరికరం
- పాత ఇనుప సామాగ్రి దుకాణంలో గుర్తించిన అధికారులు
- ఇంకా మిస్టరీగానే అదృశ్యం ఘటన
- మానవ తప్పిదాలు, నిర్లక్ష్యంపై విమర్శలు
- స్పష్టంగా కనిపిస్తున్న నిఘా వైఫల్యం
- ఒఎన్‌జిసి నుంచి మాయమవుతున్న విలువైన వస్తువులు

ఓఎన్‌జిసిలో సిఎస్ 137 క్యూరీ అదృశ్యం మిస్టరీని అధికారులు చేధించారు. కృష్ణా జిల్లాలో ఆ పరికరాన్ని కనుగొన్నారు. అయితే ఆ పరికరం ఎలా అక్కడికి చేరిందో అన్న దానిపై ఇంకా మిస్టరీ కొనసాగుతోంది. ఇంటి దొంగల గుట్టు ఖాకీలు విప్పుతారా? ఒఎన్‌జిసిలో నిఘా వైఫల్యం నిగ్గు తేలుస్తారా? అన్నది తేలాల్సి ఉంది.

కోస్తా ఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం క్రైం
రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన ఒఎన్‌జిసిలోని సిఎస్ 137 క్యూరీ(2.5)రేడియో ధార్మిక పదార్ధం అదృశ్యం ఘటన ఒక కొలిక్కి వచ్చింది. చమురు ఉత్పత్తి వెలికి తీతకు ఉపయోగించే ఈ పరికరం అత్యంత ప్రమాదకరమైనదిగా మీడియా ఛానళ్ళలో కథనాలు వెలువడడంతో రాజమండ్రి ప్రజలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగాను తీవ్ర భయాందోళనలు తలెత్తాయి. ఈనెల 12వ తేదీన కృష్ణా జిల్లా నుంచి రాజమండ్రి ఒఎన్‌జిసి అసెట్‌కు ప్రత్యేక వాహనంలో కంటైనర్‌లో ఈ పరికరాన్ని రవాణా చేస్తుండగా..అది కనిపించకుండా పోయింది. ఈ సిఎస్ 137 క్యూరీ రేడియో ధార్మిక పదార్థాన్ని నిపుణుల పర్యవేక్షణలో మాత్రమే వినియోగించాల్సి ఉంది. ఇది ఏమాత్రం సక్రమంగా వినియోగించకపోయినా, దేశద్రోహుల చేతికి చిక్కినా భారీగా ప్రాణ, ఆస్థి నష్టాలు తప్పవన్న రీతిలో ప్రచారం సాగింది. దీంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది. ఓఎన్‌జిసి అసెట్ మేనేజర్ డిఎం శేఖర్ మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించి వివరణ ఇచ్చుకోవాలసి వచ్చింది. బొమ్మూరు పోలీసు స్టేషన్‌లో ఒఎన్‌జిసి అధికారులు ఇచ్చిన ఫిర్యాదులో ఈ పదార్థం ఉన్న పరికరం అత్యంత ప్రమాదకరమైనదిగా పేర్కొన్నట్లు తెలుస్తోంది. అందుకే సర్వత్రా ఉత్కంఠ ఏర్పడింది. చివరికి ఈ పరికరం దొరకడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

అనుమానాలు

కృష్ణా జిల్లా కలిదిండిలో పాత ఇనుప సామాన్ల దుకాణంలో ప్రత్యేక పోలీసు బృందాలు కనుగొన్న సిఎస్ 137 రేడియో ధార్మిక పరికరం అసలు ఎలా మాయమైంది? ఆ ఇనుప సామాన్ల దుకాణానికి ఎలా చేరింది? అన్న విషయాలలో నిజాలను బయట పెట్టాల్సి ఉంది. వాస్తవానికి కృష్ణా - మిగతా 4లో..

ఫిబ్రవరి 12న పంచాయతన

మహా సౌరయాగము

-రథ సప్తమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, హోమాలు

-బ్రహ్మశ్రీ రెండు చింతల శ్రీనివాసరావు శర్మ ఆధ్వర్యంలో నిర్వహణ

కోస్తా ఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం కల్చరల్ : స్థానిక శ్రీ ఉమా మార్కండేయ స్వామి ఆలయంలో ఉన్న శ్రీ ఉషాఛాయ పద్మిని సమేత శ్రీ సూర్యనారాయణమూర్తి స్వామి వారికి, పంచాయతన దేవతలకు నక్షత్ర పూర్వక నవగ్రహ దేవత సహిత మహా సౌరయాగము ఫిబ్రవరి 12న నిర్వహించనున్నారు. 'ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్' వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే ఈ యాగాన్ని బ్రహ్మశ్రీ రెండు చింతల వెంకట శ్రీనివాసరావు శర్మ ఆధ్వర్యంలో జరుపబడుతుంది. 12వ తేదీన యాగము, రుద్ర, చండీ,సూర్య, సుదర్శన హోమాలు,13న ఉదయం కాలభైరవ పూజ, మధ్యాహ్నం అన్నసమారాధన,సాయంత్రం స్వామి అమ్మవార్లకు శాంతి కళ్యాణంతో పాటు లక్షతులసిపూజ, అమ్మవార్ల కుంకుమార్చన నిర్వహిస్తున్నామని శర్మ తెలిపారు .సూర్యనారాయణ మూర్తిని పూజించడం వల్ల ఆరోగ్యం చేకూరుతుందని, రథసప్తమి సందర్భంగా జరిగే ఈ కార్యక్రమంలో భక్తులంతా పాల్గొని స్వామి వారి అనుగ్రహం పొందాలని కోరారు. గత 18 సంవత్సరాలుగా ప్రతినెల జరిగే సప్తమి తులసి పూజకు,13 సంవత్సరాలుగా జరిగే మహాసౌరయాగాలకు విశేషంగా తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్న భక్తులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేసారు.

సమస్యలపై వినతి



కోస్తాఎన్‌కౌంటర్, ఆకివీడు : గ్రామాలలో ఉన్న ప్రధాన సమస్యలపై జనసేన అద్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆకివీడు మండల జనసేననాయకులు ఆకివీడు తాహాశీల్ధార్ కార్యాలయం లో రెవెన్యూఇనస్పెక్టర్ (అర్.ఐ)కి వినతిపత్రం అందజేశారు.ఆకివీడు లోని ప్రదానసమస్యలైన మురుగునీటి డ్రైనజీ, పంట కాలవలోకి ఆక్వా వ్యర్దాల విడుదల పై,ట్రాఫిక్ సమస్య, ఇళ్ళ స్టలాలు, అసంపుర్తిగా ఉన్న వంతెననిర్మాణంపై, డంపింగ్ యార్డ్, మరియు పెదకాపవరం, చినకాపవరం, గుమ్ము లూరు,తరటావ, కోళ్లపర్రు,కుప్పనపూడి, అజ్జమూరు, ఐభీమవరం, దుంపగడప, సిద్దాపురం, మంద పాడు,చెరుకుమిల్లి అన్ని గ్రామలలొను అధ్వానంగా ఉన్న రోడ్లు, త్రాగడానికి పనికి రాని మంచి నీరు, సరిగా లేని డ్రైనేజీ వ్యవస్థపై వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కో ఆర్డినేటర్ కనకరాజు సూరి,తోట వాసు,కోటికలపుడి తాతాజి,కోపల్లె హనుమాన్, గవర లక్ష్మి, భ్రమరాంబ, ఆముదాల నాని,నరేశ్,శివ బాలాజి, నాగరాజు తదితర జనసైనికులు,వీర మహిళలు పాల్గొన్నారు.

చారిత్రాత్మకం.. అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్



కోస్తాఎన్‌కౌంటర్, కడియం : అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం అని 70 వసంతాల భారతదేశ చరిత్రలోనే పేదలకు స్వాతంత్రం భారతదేశ లో అగ్రవర్ణ పేదలకు ఏ ప్రధాని తీసుకొని చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోడీ అని తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు ఎలిమ రెడ్డి మాలకొండయ్య అన్నారు బుధవారం కడియం మండలం బీసీ నాయకులు సమావేశం ముఖ్యఅతిథిగా మాలకొండయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ర వర్ణం లో పుట్టి విద్యా ఉద్యోగాలకు నోచుకోని క అనేక ఇబ్బందులు పడుతున్న బతుకు భారంగా జీవిస్తున్న అగ్రవర్ణ పేదలకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆశాజ్యోతిగా నిలిచారని ఆయన అన్నారు అటువంటి బిజెపి పార్టీ నరేంద్ర మోడీకి అగ్రవర్ణ పేదలందరూ ఆదరించ వలసిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తమ మన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు ఇటువంటి రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన పై బిజెపి కార్యకర్తలు ప్రజలకు వివరించాల్సిన సమయం ఆసన్నమైందని ప్రతి కార్యకర్త తెలుగుదేశం ప్రభుత్వం యొక్క అవినీతి అరాచకం పాలను ప్రజానీకానికి తెలియజేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పార్లమెంట్ బోనాల ప్రభ రి సుంకవల్లి సూర్య జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు ఆకుల శ్రీధర్ కడియం మండల అధ్యక్షుడు మంచం దుర్గారావు జిల్లాకార్యదర్శి కోటికలపూడి వెంకటేశ్వరరావు వులిశెట్టి సత్తిబాబు, మర్రి సుబ్రహ్మణ్యం, దూడల సత్తిబాబు, ఒంటెద్దు స్వామి తదితరులు పాల్గొన్నారు.

కోటీశ్వరుల రాజకీయం

మన ప్రభుత్వాలు ఎప్పుడో తప్పించుకునే విధానాలకు తెర తీసి ప్రజలు వాటిని మరిచిపోయే స్థితికి తీసుకు వచ్చారు. నేటికి సర్కారీ దవాఖానాలు.. ప్రభుత్వ విద్యాలయాలు సమస్యల గూడ పరిష్కారంగానే కొట్టు మిట్టాడుతూనే ఉన్నాయి. దేశం ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలోనే ఉంటూ వస్తుంది. దీనికి కారణం ఎవరు?. ఓట్లు వేస్తున్న ప్రజలా?.. లేదా ఐదేళ్లపాటు అధికారాన్ని అనుభవించి.. ఆస్తులు పెంచుకుంటున్న పాలకులా?.. ప్రజా సమస్యలు పట్టించుకోని నాయకులా?..అన్న ప్రశ్నలకు జన బాహుళ్యమే సమాధానాలు వెతుక్కోవల్సిన దుస్థితి. దీనికి ప్రధాన కారణం.. రాజకీయ పార్టీల్లో పెరిగిపోయిన నోట్ల కట్టల పెత్తనం.

అర్థం.. పరమార్థం..

ప్రస్తుత దేశ రాజకీయాలు పూర్తిగా కరెన్సీ మయంగా మారిపోయాయి. ఇటీవల తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో బిజెపి ఎమ్మెల్యేగా 2014లో విజయం సాధించిన డాక్టర్ ఆకుల సత్యనారాయణ జన సేనలో చేరారు. బిజెపి ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. రాజమండ్రిలో వైద్యుడిగా డాక్టర్ ఆకుల సత్యనారాయణ చాలామందికి పరిచయం ఉన్నప్పటికీ రియల్ ఎస్టేట్ వ్యాపారిగా మాత్రం అత్యధిక శాతం మందికి సుపరిచితులు. 2014లో బిజెపిలో చేరిన ఆయన ఐదేళ్లు తిరక్కుండానే పార్టీ మారిపోయారు. రాజమహేంద్రవరం ఎంపి అభ్యర్థిగా బరిలోకి దిగుతారని ప్రచారం సాగుతోంది. అలాగే డాక్టర్ ఆకుల సతీమణి కూడా రాజానగరం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో నిలిపేందుకు మంతనాలు సాగిస్తున్నట్లు రాజమండ్రిలో చర్చ జరుగుతోంది. ఇక వైసిపి పార్లమెంట్ అభ్యర్థిగా మార్గాని భరత్ పోటీలో ఉన్నారు. భరత్ తండ్రి మార్గాని నాగేశ్వరరావు గత కొన్నేళ్ళుగా బీసి నాయకుడిగా పని చేస్తున్నారు. ఎపిబీసి సంఘాల జెఎసి ఛైర్మన్‌గా ఉన్న నాగేశ్వరరావు కుమారుడు భరత్‌ను ఎంపి అభ్యర్థిగా అనూహ్యంగా తెరపైకి తీసుకొచ్చారు. అంతకు ముందు వైసిపి పార్లమెంట్ నియోజకవర్గానికి అనేక మంది పేర్లు వినిపించాయి. కొయ్య మోషేను రాజు, శ్రీనివాసు తదితరులు రేసులో ఉన్నట్లు ప్రచారం సాగింది. తరువాత వీరంతా ఏమై పోయారో వైసిపి శ్రేణులకు కూడా అంతుపట్టకుండా పోయింది. రాజమండ్రి రూరల్ నియోజకవర్గ సీటు ఆశించినా మాజీ ఎమ్మెల్సీ కందుల దుర్గేష్ ఆ తరువాత జనసేనలో చేరారు. రూరల్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తాను ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో దుర్గేష్ చేపట్టారు. ఈ కారణంగా దుర్గేష్‌కు జనాల్లో చక్కటి పేరు వచ్చింది. అయితే ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అవసరమైన ఆర్థిక స్తోమత లేకపోవడం వల్లే వైసిపిలో టికెట్టు నిరాకరించారన్న వాదన వినిపిస్తోంది. దీంతో దుర్గేష్ జనసేనలోకి చేరి.. రూరల్ నియోజకవర్గం నుంచి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇక రాజానగరం నియోజకవర్గంలో రాయపురెడ్డి చిన్నా స్థానికంగా ప్రధాన పార్టీల అభ్యర్థులకు సవాలు విసిరే స్థాయిలో నాయకులుగా ఎదిగారు. సేవా కార్యక్రమాలతోనూ.. మంచి తనంతోనూ జనాల హృదయాలను గెలుచుకుంటున్నారు. ఈ క్రమంలోనే వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి.. జనసేనలో చేరారు.

ఇప్పుడు రాయపురెడ్డి చిన్నాకు రాజానగరం టికెట్టు జనసేన కేటాయిస్తుందో లేదో వేచి చూడాలి. మండపేట నియోజకవర్గంలో వైసిపికి సేవలందించిన వేగుళ్ళ లీలా కృష్ణ.. కొన్ని రాజకీయ పరిణామాల నేపధ్యంలో పార్టీని వీడారు. ఈ నియోజకవర్గంలో మరో నాయకుడు పట్టాభి కూడా అటు కార్యకర్తలు, నాయకుల్లో చక్కటి పట్టును సాధించారు. పట్టాభిని కూడా కాదని ఇప్పుడు పితాని అన్నవరం అనే నాయకుడిని వైసిపి ఇక్కడ బరిలో దింపుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇలా తూర్పు గోదావరి జిల్లాయే కాదు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ అభ్యర్థుల ఎంపిక.. వారి ఆర్థిక స్థితి గతులను అంచనా వేసుకునే జరుగుతుందన్నది సుస్పష్టం..

వ్యాపార మయం :

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం టిడిపి, వైసిపిల మధ్య ప్రధానంగా పోరు సాగనుంది. అయితే పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ కూడా ఎన్నికల బరిలో ప్రకంపనలు పుట్టిస్తుండడంతో ముక్కోణపు సమరం తప్పదన్న సంకేతాలు వెలువడుతున్నాయి. అయితే జనసేనలో కూడా టిడిపి, వైసిపిల నుంచి వెళ్ళిన నాయకులే ఉండడంతో అక్కడ కూడా సొమ్ములు ఖర్చు పెడితే కాని టికెట్టు దక్కే పరిస్థితులు లేవన్న ప్రచారం సాగుతోంది. పార్టీ ఏదైనా.. ఎమ్మెల్యే అభ్యర్థి అయితే 20 కోట్ల రూపాయలు , ఎంపి అభ్యర్థి అయితే 75 కోట్ల రూపాయల నుంచి 100 కోట్ల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుందని ఆయా పార్టీల్లో బహిరంగం గానే సాగుతున్న చర్చలు. అంటే కోట్లు ఖర్చు పెడితే కాని టిక్కెట్లు సంపాదించే అవకాశం లేదన్న మాట. మరి 20 కోట్ల రూపాయలు, 100 కోట్లు ఖర్చు పెట్టే నాయకులు 5 ఏళ్ళపాటు ప్రజా సేవే చేస్తారా?.. లేదా తాము పెట్టిన పెట్టుబడికి పదింతలు సంపాదించుకునే పద్దతుల్లో ముందుకు సాగుతారా?.. అన్నది ప్రజలే ఆలోచించుకోవాలి.. పార్టీల అధినేతలు కూడా జనాల్లో మంచి పనుల ద్వారా పేరు సంపాదించుకున్న నాయకుల కన్నా ఎన్ని కోట్లు ఖర్చు పెట్టే స్థోమత ఉందన్న విషయం పైనే దృష్టి సారించడం సిగ్గు చేటు. ఐదేళ్ళ పాటు అధికారాన్ని చెలాయించిన తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు భారీగానే సంపాదించుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇసుక, మట్టి, మద్యం మొదలుకుని అన్ని రకాలుగా ప్రజా ధనాన్ని లూటీ చేసారన్న ఆరోపణలను ప్రతిపక్షాలు నిత్యం ఆరోపిస్తూనే ఉన్నాయి. ఎలాగు అధికార పార్టీ నాయకులు అడ్డదిడ్డంగా సంపాదించిన నోట్ల కట్టలను వెదజల్లి ఓట్లను కొంటారు కాబట్టి.. తమ పార్టీ అభ్యర్థులు కూడా అదే స్థాయిలో ఖర్చు పెట్టకపోతే గెలవలేరన్న భావన మిగిలిన పార్టీల్లో బలంగా నాటుకుపోవడం సిగ్గు చేటు. ఇప్పటికే రాజకీయం పూర్తిగా వ్యాపర మయంగా మారిపోయిందని మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్ సహా ఉభయ రాష్ట్రాల్లోని రాజకీయ విశ్లేషకులు, మేధావులు ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, తెలకలపల్లి వంటి వారు ఘోషిస్తున్నారు. జనాలను చైతన్య వంతం చేసేందుకు ఎంతో కొంత తమ వంతు పాత్ర పోషించేందుకు ఆరాటపడుతున్నారు. కాని రాజకీయ పార్టీల సిద్దాంతాలు, అధినేతల ఆలోచనల్లో మార్పు రానంత కాలం ప్రజాస్వామ్యానికి సంజీవని వంటి ఓటుకు నోటుతో మరణ శాసనం లిఖిస్తూనే ఉంటారు.

చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి

రెట్టింపు, వివిధ సామాజిక వర్గాల ప్రజలను ఆదుకోవడానికి కార్పోరేషన్లు, ఆదరణ పథ కాలను అమలు చేస్తున్నారన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి విదే శాల నుండి పారిశ్రామిక వేత్తలను రప్పించి పరిశ్రమల స్థాపనకు విశే షంగా చంద్రబాబు కృషి చేస్తున్నారని మంత్రి చినరాజప్ప అన్నారు. రాష్ట్రాభివృద్ధిని ప్రతి ఒక్కరూ గమనించి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాల్సిందిగా మంత్రి చినరాజప్ప కోరారు .అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పలు సంక్షేమ పథకాలు నిర్వహించి అభివృద్ధికి పెద్ద పీట తెదేపా ప్రభుత్వం వేసిందని రెడ్డి సుబ్రమణ్యం పేర్కొ న్నారు. ఆరోగ్యం ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంతో రాష్ట్రములోని పలుచోట్ల ఆసుపత్రులు అభివృద్ధికి, నిర్మాణానికి సీఎం చంద్రబాబు పాటు పడుతున్నారని ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని ఎమ్మెల్సీ వి వి ఎస్ చౌదరి అన్నారు. మండపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు చేసిన కృషిని వారు అభినందించారు. కపిలేశ్వరపురం నిర్మించనున్న బిసి, ఓసి సామాజిక భవనాలకు, అంగర లోని పలుచోట్ల నిర్మించిన అంతర్గత సిసి రహ దారులు, డ్రైన్‌లు, జి ప్లస్ వన్ కాలనీ కి ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వల్లూరి నారాయణ రావు, ఎంపీపీ కాదా వెంకట రాంబాబు, జెడ్ పి టి సి సభ్యురాలు జుత్తు గా సూర్య వతి ,ఏఎంసీ చైర్మన్ ఈదల నల్ల బాబు, ఆసుపత్రి అభివ ృద్ధి కమిటీ చైర్మన్ గొడవర్తి రామకృష్ణ, రెడ్డి ప్రసాదు ఏఎంసీ ఉపాధ్యక్షుడు గుడిమెట్ల బాల గంగాధర రామ్మోహన్రావు, మండల టిడిపి అధికార ప్రతినిధి పి శ్రీనివాస్, నీటి సంఘం అధ్యక్షులు త్రిపుర శెట్టి నాని, విజయనగరం ఆర్టీసీ జోనల్ మాజీ చైర్మన్ నెక్కంటి బాలక ృష్ణ, ఎంపీటీసీ సభ్యులు కొండేటి నాగేశ్వరరావు, సూరంపూడి సత్యనారాయణ, ఆర్డీవో రాజశేఖర్ ,ఎంపీడీవో అబ్రహం లింకన్, తాసిల్దార్ సాయి సత్యనారాయణ తో పాటు శాఖల అధికారులు టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు.

29న వైసిపి మహిళా స్వరం

వారు మాట్లాడారు. జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ దివాన్ చెర్వు ఫ్రూట్ మార్కెట్ దగ్గర నిర్వహించే ఈ సభకు పదివేలమంది హాజరవుతారని చెప్పారు. నగరి ఎమ్మెల్యే ,మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు రోజా ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ ప్రాంతంలో వివిధ రంగాల్లో కీర్తిగాంచిన మహిళా సంస్కర్తలు,మహిళా ప్రముఖులు దాదాపు 30,40మంది పేర్లతో స్వాగత ద్వారాలు ఏర్పాటుచేస్తామని చెప్పారు. అలాగే వివిధ రంగాల్లో కృషి చేసిన 9మంది మహిళా మణులను సత్కరిస్తామని చెప్పారు. దాదాపు మూడువేల కిలోమీటర్ల పాదయాత్ర చేసిన జగన్ దాదాపు రెండేళ్లు ఎన్నో పరిశీలనలు చేసి, ప్రజల కోసం నవరత్నాలు పేరుతొ సంక్షేమ కార్యక్రమాల అమలుకోసం హామీ ఇచ్చారని అయితే వీటిని చంద్రబాబు కాపీకొట్టేసి, ఎన్నికల ముందు, వృద్ధుల పెన్షన్ వెయ్యి నుంచి రెండు వేల రూపాయలకు పెంచడం శోచనీయమని విజయలక్ష్మి పేర్కొన్నారు. ఇన్నాళ్లూ సంక్షేమ పక్కకు పెట్టి కాలయాపన చేసిన చంద్రబాబు హఠాత్తుగా ఇలాంటి ఎన్నికల తాయిలాలు ప్రకటిస్తే నమ్మడానికి ప్రజలెవరూ నమ్మడానికి సిద్ధంగా లేరని పేర్కొన్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం దశలవారీగా అమలు చేస్తానని ప్రకటించిన చంద్రబాబు మద్యం ఏరులై పారిస్తున్నారని, మంచినీళ్లు లేని గ్రామం ఉందేమో గానీ మద్యం దొరకని ఊరులేదని , పైగా డోర్ డెలివరీ కూడా ఇస్తున్నారని విజయలక్ష్మి విమర్శించారు. గత ఎన్నికల ముందు డ్వాక్రా మహిళలకు రుణమాఫీ అంటూ నమ్మబలికి మోసగించిన చంద్రబాబు ఇప్పుడు పసుపు కుంకుమ పేరిట పదేసి వేలు జమ చేయడం,స్మార్ట్ ఫోన్స్ ఇవ్వాలని చూడడం లాంటివన్నీ ఎన్నికల జిమ్మిక్కులేనని ఆమె విమర్శించారు. ఎన్ని చేసినా మహిళలు ఈసారి మోసపోరని ఆమె పేర్కొన్నారు. మహిళల జీవితాల్లో వెలుగు నింపడానికి పావలా వడ్డీకే రుణాలు అందించి,ప్రతిమహిళను లక్షాధికారి చేయాలనీ దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి తపించారని, పిల్లల చదువు సజావుగా సాగడానికి ఫీజు రీ ఎంబర్స్ మెంట్ అమలు చేసారని ఆమె గుర్తుచేశారు. మహిళలు ఆర్ధికంగా స్వావలంభన సాధించి , సంతోషంగా ఉంటె ఆ కుటుంబం అంతా సంతోషంగా ఉంటుందని, తద్వారా దేశం బాగుంటుందని డాక్టర్ వైఎస్ భావించి ఎన్నో కార్యక్రమాలు అమలు చేసారని ఆమె పేర్కొన్నారు. శ్రీలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు చేస్తున్న హడావిడి ప్రజలంతా గమనిస్తున్నారని, ఇన్నాళ్లూ వాగ్దానాలతో మహిళలను మోసగించిన విషయం ఎవరూ మర్చిపోలేదని అన్నారు. మహిళల పట్ల చిత్తశుద్ధి ఉంటే రుణమాఫీ వంటివి ఎందుకు అమలు చేయలేదని ఆమె ప్రశ్నించారు. కాంతమ్మ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి జగనన్న మాత్రమే కృషిచేస్తాడని అన్నారు. మార్తి లక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబుకి హఠాత్తుగా మహిళలపై ప్రేమ పుట్టుకురావడం విడ్డూరంగా ఉందన్నారు. పోలు విజయలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో ప్రజలు ముఖ్యంగా మహిళలు విసిగిపోయారని ఇక ఎన్ని చేసినా ప్రజలు ఎవరూ నమ్మరని జగన్ వైపే అందరూ ఉన్నారని పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

చంపేస్తామంటూ బెదిరింపులు

ఎందుకు వెళ్లావంటూ వైకాపా అధ్యక్షుడు జగన్ స్వయంగా ఫోన్ చేసి తనను మందలించారన్నారు. విగ్రహావిష్కరణకు వెళ్లనివ్వనివారు ఇంకెక్కడికి వెళ్లనిస్తారని ఆయన నిలదీశారు. తండ్రి లేనివాడినని చేరదీశానని.. చెప్పినట్లు వినాల్సిందేనంటూ జగన్ ఒత్తిడి చేసేవారని రాధా ఆరోపించారు. ఇప్పటికైనా జగన్ పద్ధతి మార్చుకుని రంగా అభిమానులను గౌరవించాలని ఆయన సూచించారు. అన్ని కులాలు, మతాలు, పార్టీల్లో రంగా అభిమానులున్నారని రాధా చెప్పారు. తనను చంపేస్తామని సోషల్ మీడియాలో బెదిరింపులు కూడా వచ్చాయని.. ఎవరి దాడులకు భయపడేవాడిని కాదన్నారు. తనకు ప్రాణం కంటే తన తండ్రి ఆశయం ముఖ్యమని.. రంగా అనే వ్యవస్థను అణిచివేయాలని చూస్తున్నారని అన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రజాజీవితంలో కొనసాగాలనుకుంటున్నానని.. ఎమ్మెల్యేలకు గౌరవం ఇవ్వలేని పార్టీలో ఎందుకు కొనసాగాలని ప్రశ్నించారు. అందుకే వైకాపాలో కొనసాగి ఏమీ చేయలేనని ఆ పార్టీ నుంచి బయటకు వచ్చానని చెప్పారు. సీఎం చంద్రబాబు తనను ఆహ్వానించలేదని.. గౌరవంగా ఆహ్వానించారని రాధా వెల్లడించారు. నీలాంటి వాళ్ల సమాజానికి ఉపయోగపడతారని సీఎం అన్నారన్నారు. విజయవాడ నగరంలోని వేలాది మంది పేదలున్నారని వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని మీడియా ద్వారా సీఎం చంద్రబాబును వంగవీటి రాధా కోరారు.

కాపు రిజర్వేషన్లపై ఆపార్టీల వైఖరేంటి

రిజర్వేషన్లపై పాదయాత్రలో జగన్‌ను నిలదీస్తే తన పరిధిలోనిది కాదని తప్పించుకున్నారని.. ఇప్పుడు వారికి 5 శాతం ఇస్తుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారంటూ ప్రశ్నించారు. భాజపా, వైకాపాలకు ప్రజలే బుద్ధి చెబుతారని నేతలతో ఆయన అన్నారు. కేసుల మాఫీ కోసం జగన్.. ప్రధాని మోదీతోనూ, డబ్బుల కోసం కేసీఆర్‌తోనూ రాజీపడి తెరాసకు రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారని దుయ్యబట్టారు. డబ్బు మనిషైన జగన్.. డబ్బున్న వాళ్లకే టిక్కెట్లు ఇస్తున్నారంటూ మండిపడ్డారు. మోసాల్లో ఘనుడు కాబట్టే 16నెలలు జైలుకు వెళ్లారని, దీన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీనేతలకు ఆయన దిశానిర్దేశంచేశారు.

వ్యవస్థలను కాపాడుకోవడమే ఉమ్మడి అజెండా

ఏపీలో తెదేపాతో పొత్తు ఉండదని కాంగ్రెస్ వ్యవహారాల రాష్ట్ర ఇన్‌ఛార్జి ఊమెన్ చాందీ నిన్న స్పష్టత ఇచ్చారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు కూడా పార్టీ కార్యకర్తలకు కాంగ్రెస్‌తో పొత్తు లేదన్న సంకేతాలు ఇచ్చారు. రాష్ట్రాలలో స్థానిక పార్టీల అభీష్టం మేరకే ఎన్నికల్లో పోటీ ఉంటుందని.. జాతీయస్థాయిలో భాజపాకు వ్యతిరేకంగా ఉమ్మడి పోరాటం కొనసాగుతుందని తేల్చిచెప్పారు. పశ్చిమ్ బంగలో కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ మధ్య పొత్తు లేదని.. అయినా కాంగ్రెస్ నేతలు కోల్‌కతా ర్యాలీకి వచ్చారని చంద్రబాబు గుర్తుచేశారు. నిరంకుశ పాలన అంతమే కామన్ మినిమం ప్రోగ్రామ్‌గా ముందుకు సాగుతున్నట్లు ఆయన వివరించారు. దేశంలోని వ్యవస్థలను కాపాడుకోవడమే ఉమ్మడి అజెండా అని స్పష్టంచేశారు. సేవ్ నేషన్, సేవ్ డెమోక్రసీ, యునైటెడ్ ఇండియా పేరుతో బెంగళూరు, కోల్‌కతాలో ఒకే వేదికపైకి వచ్చామన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించడమే 23 భాజపాయేతర పార్టీల అజెండా అన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల భద్రతే తమ ఉమ్మడి లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు.

గోరంట్ల అవినీతిపై ఆధారాలు

ఆశపడి యర్రావేణు ఆ విధంగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేసారు. బిజెపిలో కార్యకర్తలకు తగిన గౌరవం ఇస్తారన్నారు. తమ పార్టీలో పని చేసే కార్యకర్తలు ఎమ్మెల్యే సీటు తెచ్చుకునే అవకాశం ఉందని, అదే టిడిపిలో యర్రావేణు సీటు తెచ్చుకుంటారా అని ప్రశ్నించారు. ఒకవేళ అలా తెచ్చుకుంటే తాను గానీ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడబాల రామకృష్ణ గానీ పోటీ చేస్తామని సవాల్ విసిరారు. యర్రా కనీసం కార్పొరేటర్ సీటు కూడా తెచ్చుకోలేరని ఎగతాళి చేసారు. 2014లో బిజెపి, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ లేకపోతే తెలుగుదేశం పార్టీ గెలిచేదా? అని ప్రశ్నించారు. తాము టిడిపికి మద్దతు ఇవ్వడం వల్ల వైఎస్‌ఆర్‌సిపికి నష్టం జరిగిందన్నారు.త్వరలో కేంద్ర మంత్రులు రాజమండ్రిలో పర్యటిస్తారని, పెద్ద ఎత్తున పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. మహిళా సదస్సు, యువమోర్చా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీలు నిర్వహిస్తామని తెలిపారు. రాజమహేంద్రవరం అసెంబ్లీ సీటును మళ్ళీ కైవసం చేసుకోవడానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేస్తున్నామన్నారు. అగ్రవర్ణ పేదలకు కేంద్రం 10శాతం రిజర్వేషన్లు కల్పిస్తే దానిలో సగం ఇస్తామనడం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో టిడిపికి 20 సీట్లు మించి రావని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో బిజెపి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడబాల రామకృష్ణారావు, కెవిఎం కృష్ణ, వీరా వీరాంజనేయులు,కొత్తపల్లి గీతా విజయలక్ష్మి, లక్ష్మి నారాయణ, అనీల్, మజ్జి ప్రసాద్, వరప్రసాద్, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.



మండల సర్వసభ్య సమావేశం



కోస్తాఎన్‌కౌంటర్, రావులపాలెం : స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయము నందు బుధవారం ఎంపీపీ కోట చెల్లయ్య ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి ఇంచార్జ్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఆయా శాఖల అధికారులు విభాగాల వారీగా ఇప్పటివరకు మండలంలో జరిగిన అభివ ృద్ధి పనులను సభకు వివరించారు. అనంతరం రెడ్డి సుబ్రమణ్యం మాట్లాడుతూ శాఖల వారీగా మండల సమస్యలపై చర్చలు జరిపి అధికారులను సమన్వయం చేస్తున్నారని ఎంపీపీ కోట చెల్లయ్య ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో జరుగుతున్న అభివ ృద్ధి పనుల పై అధికారులకు పలు సూచనలు చేశారు. నిధులు మంజూరై సిద్ధముగా ఉన్న పనులను వెంటనే ప్రారంభించాలని మరిన్ని నిధులు తీసుకురావడంపై తాము దృష్టి పెట్టామన్నారు. గోపాలపురం ,పొడగట్లపల్లి ,రావులపాలెం, ఊబలంక గ్రామాలలో ఉన్న ఇసుక ర్యాంపులను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మండలంలో ఇసుక ఉన్నా వినియోగదారులు వినియోగదారులు ఇసుకను బయట ర్యాంపుల నుండి తెచ్చుకోవడంతో ఇసుక ధర పెరిగి ప్రజలు అవస్థలు పడుతున్నారని వెంటనే ర్యాంపులను తెరిచి ఇసుకను ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మండలంలో 9 వేల 244 పెన్షన్లు కొరకు కోటి ఎనభై ఒక లక్ష 91 వెయ్యి 430 రూపాయిలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ జీవో ప్రకారం జనవరి నెల నుండి రెండు వేల రూపాయలు రూపాయలు పెన్షన్లు అమలులో ఉండగా జనవరి నెల వెయ్యి రూపాయలు తీసుకున్న వారికి ఫిబ్రవరి నెలలో ఫిబ్రవరి నెల రెండు వేల రూపాయల పెన్షన్ జనవరి నెలలో మిగిలిన వెయ్యి రూపాయలు రూపాయలు మొత్తం మూడువేల రూపాయలు ఫిబ్రవరి నెలలో ఇవ్వబోతున్నట్లు రాబోయే రోజులు ఎన్నికల రోజులు కనుక ఎన్నికల వరకు అభివ ృద్ధి కొరకు అందరూ కలిసి పని చేయవలసిన అవసరం ఉందని అన్నారు. అనంతరం పదవ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు అత్యంత ఉపయోగకరమైన స్టడీ మెటీరియల్ ను విద్యార్థులకు అందజేశారు . ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు శాఖ ప్రసన్నకుమార్ డిసిసిబి చైర్మన్ కేవీ సత్యనారాయణ రెడ్డి ఎంపీడీవో జగదాంబ ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు. ఆయన వేరే సమావేశంలో పాల్గొనడానికి అక్కడనుండి బయలుదేరి వెళ్లి ఉండగా సమావేశం కేవలం అధికారుల రివ్యూ వినడానికే అన్నట్టుగా మారడంతో వైస్ ఎంపీపీ దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ మైక్ తీసుకుని మాట్లాడుతూ స్థానిక అభివ ృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలకు ప్రారంభోత్సవాలకు గ్రామాలలోని ఎంపీటీసీ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వడం లేదని వైస్ ఎంపీపీ వెంకట సుబ్రహ్మణ్య వర్మ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రత్యేక అధికారులకు గ్రామంలో ఎంతమంది ఎంపీటీసీలు ఉన్నారో ఉన్నారో కూడా తెలియని పరిస్థితి ఉందని అన్నారు. సమావేశంలో ఎక్కడ ఎంపీటీసీ సభ్యులు గ్రామాలలోని సమస్యలపై అధికారులను ప్రశ్నించకపోవడం తో ఎందుకు ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు ఎందుకు ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు వచ్చారు తెలియని పరిస్థితి అని అధికారులు చెప్పే రివ్యు వినడానికి మాత్రమే వచ్చినట్లు ఉందని సభలో నుండి వెళ్ళిపోయారు. గ్రామాలలోని రోజువారి కలిగే శానిటేషన్ ,డ్రైనేజీ నిర్వాహణ ,దోమల నివారణ వంటి సమస్యలపై ఇటు నాయకులు గాని గాని అటు అధికారులు గాని సభలో చర్చించకపోవడం కొసమెరుపు.





అంతర్వేది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

- ఎమ్మెల్యే గొల్లపల్లి

కోస్తా ఎన్ కౌంటర్, రాజోలు : అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామి తిరు కల్యాణ మహోత్సవాలను ఫిబ్రవరి 12 వ తేదీ నుండి 20 వరకు ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు అధికారులకు సూచించారు .రాజోలు మండల మండల విద్యావనరుల కేంద్రంలో బుధవారం ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ మహోత్సవాల ప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు .దేశ నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారని భక్తులకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు .అధికారులు నిబద్ధతతో పనిచేయాలని అన్నారు .అమలాపురం ఆర్డీఓ కార్యాలయ పరిపాలనాధికారి జిలాని మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితులను పరిశీలించి తగు విధంగా చర్యలు తీసుకుంటామని తాగునీటి సమస్య తలెత్తకుండా ఆర్డబ్ల్యుఎస్ అధికారులు కార్యాచరణ చేపట్టాలన్నారు. పారిశుద్ధ సమస్య తలెత్తకుండా 200మంది పారిశుద్ధ్య కార్మికులను సిద్ధం చేస్తున్నామన్నారు .ఆధారం మరమత్తులు త్వరితగతిన చేపట్టాలని పంచాయతీరాజ్ రహదారులు భవనాల శాఖ అధికారులకు సూచించారు .మహిళలు దుస్తులు మార్చుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు .భక్తులు స్నానాల రేవులో కిందకు దిగకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టాలన్నారు . రాజోలు అమలాపురం భీమవరం నర్సాపురం డిపోల నుండి 120ప్రత్యేక బస్ సర్వీసులు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్లు తెలిపారు .విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు . 108సర్వీసు తోపాటు రెండు అంబులెన్స్ వాహనాలన ఉంచాలని వైద్యాధికారులకు సూచించారు .ఉత్సవాలు జరిగే రోజుల్లో మద్యం మాంసం విక్రయాలు జరపకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు .ఈ సమావేశంలో ఆలయ ఏ.సి ఎమ్. లక్ష్మీనారాయణ జిడి పి సి చైర్మన్ భూపతిరాజు ఈశ్వర రాజు వర్మ రాజోలు మలికిపురం సఖినేటిపల్లి మండలాలకు చెందిన ఎంపిడివోలు ఆలయ పాలక మండలి సభ్యులు ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు .

జయహో బిసి విజయవంతంలో ప్రధాన పాత్ర పోషించాలి

భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో నక్కా చిట్టిబాబు



కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం : రాజమహేంద్రవరంలో ఈ నెల 27న జరగనున్న జయహోబిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భవన నిర్మాణ కార్మికులు ప్రధాన పాత్ర పోషించాలని టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు నక్కా చిట్టిబాబు కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్మికపక్షపాతిగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని, ఆయనకు పూర్తిగా మద్దతుగా నిలవాల్సిన అవసరం వుందన్నారు. టిఎన్‌టియుసి జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన భవన నిర్మాణ కార్మికుల సంఘం నగర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం బిసి సబ్‌ప్లాన్‌తో పాటుగా బడ్జెట్‌లో వేల కోట్ల రూపాయల కేటాయింపు, ఆదరణ పథకంలో చేతివృత్తులవారికి పనిముట్లు సరఫరా వంటి కార్యక్రమాలు అమలు చేశారన్నారు. చంద్రన్న బీమా పథకంలో వెనుకబడినవర్గాలకు ఎంతో మేలు జరిగిందన్నారు. జయహోబిసి సదస్సుకు బిసి వర్గాలతో పాటుగా టిఎన్‌టియుసికి అనుబంధంగా వున్న కార్మికసంఘాలు అన్ని కృషి చేయాలన్నారు. రాజమహేంద్రవరం నగరం కేంద్రంగా ఈ సదస్సు జరుగుతున్నందున ఏర్పాట్లలో కూడా అందరూ బాధ్యత తీసుకుని పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు తీడ నరసింహరావు, ఎ.ఆర్.వి.మల్లేశ్వరరావు, యాళ్ల శ్రీనివాసరావు, బరిగెల రమేష్, దేవగుప్తాపు శ్రీనివాస్, పెదగాడ సూరాచార్యులు, కొండపల్లి నాగేశ్వరరావు, సీమల బలరామ్, కూరపాటి రాజన్న, బోడకుర్తి గోపాలకృష్ణ, తాడిపూడి వినాయకరావు, తోట వెంకటేశ్వరరావు, అన్నవరం, శ్రీనివాసరెడ్డి, దోనేపాటి సుదర్శనరావు, అప్పారావు, నాగరాజు, బోణం శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో పోలింగ్ కేంద్రాల పరిశీలన

కోస్తాఎన్‌కౌంటర్, అమలాపురం : రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా అమలాపురం డివిజన్‌లోని అన్ని పోలింగ్ స్టేషన్ల ప్రస్తుత పరిస్థితిని అమలాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి బి.వెంకటరమణ పరిశీలిస్తున్నారు. ఓటర్లకు ఏవిధమైన ఇబ్బంది లేకుండా కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, ర్యాంపు, కాంపౌండ్‌వాల్ తదితర సౌకర్యాలు పోలింగ్ స్టేషన్లలో ఉన్నదీ లేనిదీ ఆయన పరిశీలిస్తున్నారు. దీనిలో భాగంగా అల్లవరం మండలంలోని అల్లవరం, కోడూరుపాడు, తాడికోన, గూడాల, ఎంట్రికోన, దేవగుప్తం, గుండెపూడి, సామంతకుర్రు తదితర గ్రామాల్లో పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసారు. నిర్ధేశించిన సౌకర్యాలు ఆయా స్టేషన్లలో ఉన్నది లేనిదీ ఆర్డీవో పరిశీలించారు. ఆర్డీవో అల్లవరం మండల తహసీల్దార్ సత్యవతి తదితరులు ఉన్నారు.

నైపుణ్యాలను పెంపొందించుకుని ఉద్యోగ అవకాశాలు పొందాలి

-కలెక్టర్ కార్తికేయ మిశ్రా





కోస్తా ఎన్‌కౌంటర్, కాకినాడ ప్రతినిధి : కంపెనీలు ఆశించే నైపుణ్యాలను పెంపొందించుకుని, తగిన ముందస్తు సంసిద్ధతతో జాబ్ మేళాలకు హాజరు కావడం ద్వారా మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా యువతకు సూచించారు. గురువారం స్థానిక సర్పవరం జంక్షన్ సమీపంలోని రాజీవ్ గాంధీ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో కళాశాల, రాష్ట్ర స్కిల్ డవలెప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిఎస్ఎస్‌డిసి) ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ముఖ్యమంత్రి యువనేస్తం మెగా ఉద్యోగ మేళానిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా ముఖ్యఅతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి యువనేస్తం కార్యక్రమం ద్వారా జిల్లాలో 44,850 మంది యువతకు నిరుద్యోగ బృతి నేరుగా వారి ఖాతాలకు చెల్లిస్తున్నామన్నారు. అలాగే ఈ పథకం క్రింద యువతకు వృత్తి నైపుణ్యాలలో శిక్షణ, అప్రెంటీస్‌షిప్ కల్పిస్తూ, జాబ్‌మేళాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించే ద్విముఖ వ్యూహం ఈ అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర స్కిల్ డవలెప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర వ్యాప్తంగా జాబ్‌మేళాలు నిర్వహిస్తోందని ఇందులో భాగంగా బుధవారం రాజమండ్రిలో నిర్వహించగా, సుమారు వెయ్యి మంది వివిధ కంపెనీలలో లక్షా 30 వేల నుండి 3 లక్షల సాలరీ పాకేజితోఉద్యోగాలు పొందారని తెలిపారు. గురువారం కాకినాడలో నిర్వహిస్తున్న జాబ్‌మేళాలో 25 కంపెనీలు ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నాయని, ఈ మేళాలో హాజరైన యువతీ, యువకులు ఇంటర్వ్యూలలో తమ నైపుణ్యాలను సమర్థవంతంగా వ్యక్తీకరించి మంచి ప్యాకేజితో ఉద్యోగాలు పొందాలన్నారు. ఏ కార్యమైనా సరైన ప్రయత్నం, కృషి లేకుండా సఫలం కాదని, యువత తాము కోరుకునే ఉద్యోగాల కొరకు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకుని, ఆత్మ విశాసంతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. సింహం ఎంత బలమైనదైనా, వేట నేర్చినపుడే దానికి ఆహారం లభిస్తుందని, ఏ జింకా దాని నోటి వద్దకు రాదన్నారు. అలాగే ఉద్యోగాలు వెతుక్కుంటూ రావని, నైపుణ్యాలను సరైన రీతిలో, సరైన వేదికపై వ్యక్తం చేయాల్సి ఉంటుందన్నారు. నేటి కృషే రేపటి విజయానికి బాటనే సత్యాన్ని యువత విస్మరించరాదన్నారు. రాజీవ్ గాంధీ విద్యా సంస్థల చైర్మన్ పోతుల విశ్వం మాట్లాడుతూ ప్రతిభ, నైపుణ్యం కలిగిన యువతను అక్కున చేర్చుకునేందుకు పరిశ్రమలు, కంపెనీలలో అపారమైన అవకాశాలతో సిద్దంగా ఉన్నాయని వీటినీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాళ్ల వెంకట్రావు, జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి ఈ.వసంతలక్ష్మి, ఎపిఎస్-ఎస్‌డిసి జియం సత్యప్రభ, జిల్లా మేనేజరు ఎస్.ప్రసాంత్‌కుమార్, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సేవా మిత్రులు పార్టీ విజయానికి కృషి చేయాలి


కోస్తాఎన్ కౌంటర్, కరప : సేవా మిత్రులు వారిపై బూత్ కన్వీనర్లు ఆపై ఏరియా కో-ఆర్డినేటర్లు సమన్వయంతో కలిసి పనిచేయాలని బ్రాహ్మణ కార్పొరేషన్ డిఎల్ ఓ, సేవామిత్ర ఏరియా కోఆర్డినేటర్ డి హెచ్ వి సాంబశివ రావు సూచించారు. గురువారం కరపలో తెలుగుదేశం బూత్ కన్వీనర్ల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు దేవువెంకన్న అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా సాంబశివరావు పాల్గొని మాట్లాడారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే గా పిల్లి అనంతలక్ష్మి సత్తి బాబును మరోసారి గెలిపించడం ద్వారా చంద్రబాబును సీఎం చేసేందుకు కృషి చేయాలన్నారు. పిల్లి అనంతలక్ష్మి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలవగా ఈ రెండు సార్లు నారా చంద్రబాబునాయుడు సీఎం అయ్యారని, మూడోసారి కూడా ఆమెను గెలిపించి మూడోసారి సీఎంగా ముఖ్యమంత్రిని చేసేందుకు మార్గం సుగమం చేయాలన్నారు. ప్రతిరోజు సీఎం టెలీకాన్ఫరెన్స్ లో బూత్ కన్వీనర్లు, ఏరియా కో-ఆర్డినేటర్ల తో మాట్లాడుతున్నారని దీనిని దృష్టిలో పెట్టుకుని సేవా మిత్ర నుంచి పార్టీ క్యాడర్ అంతా తటస్తులను గుర్తించి వారి ఇళ్లకు సాధికార మిత్రుల



ను తీసుకు వెళ్లి బొట్టు పెట్టించి, తెలుగు వారు సంప్రదాయం ప్రకారం బొట్టు పెట్టి పసుపు రాసి తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి వారు పార్టీకి ఓటు వేసేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 111 పథకాలు అమలు చేస్తుందని వాటి గురించి ప్రజలకు తెలియ చేయాలని సాంబశివరావు కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు దేవు వెంకన్న మాట్లాడుతూ ఫిబ్రవరి 1 నుంచి కొత్త పింఛన్లు పంపిణీ ఓ పండుగలా జరపాలన్నారు. పింఛన్లు తీసుకునేందుకు వచ్చిన వారికి పార్టీపరంగా భోజనాలు పెట్టడమే కాక ఇది మరో సంక్రాంతిలా జరపడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బూత్ కన్వీనర్లకు సాంబశివరావు, దేవు వెంకన్నలు ఓటర్ల జాబితాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎం ఏ స్వామి, మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు నాయకులు గుబ్బల ప్రసాద్ రావు, పితాని సత్తిబాబు, వెంకటలక్ష్మి ఈశ్వరరావు, నల్ల అన్నవరం, మంచాల శ్రీనివాస్, గుంటూరు కృష్ణ, డాక్టర్ దుర్గాచారి, పెద్దింటి గోపాలకృష్ణ, మేస్త్రి ధర్మా రావు తదితరులు పాల్గొన్నారు.

'ఛాత్ర విశ్వకర్మ' అవార్డు గ్రహీతలకు అభినందనల వెల్లువ

- విజేతల బృందాన్ని నగదు పురస్కారాలతో సత్కరించిన వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి



కోస్తాఎన్‌కౌంటర్, గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విద్యార్థులు విశేష ప్రతిభ చూపి జాతీయ స్థాయి "ఛాత్ర విశ్వకర్మ" అవార్డు ను ఢిల్లీ లో భారతదేశ ఉపరాష్ట్రపతి చేతులమీదుగా అందుకుని కళాశాలకు విచ్చేసిన విద్యార్థి బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తన అభినందనలు తెలియజేసారు. విద్యార్థులలో సృజనను వెలికి తీయాలనే ఉద్దేశ్యంతో భావి ఇంజనీర్ల నూతన ఆవిష్కరలకు చక్కటి పోటీని నిర్వహిస్తూ జాతీయ స్థాయి లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అఖిల భారత కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎఐసిటిఇ) న్యూఢిల్లీ, చాత్రవిశ్వకర్మ అవార్డులుతో కళాశాల పేరును ఢిల్లీ గడ్డపై మారుమ్రోగేలా చేసిన జాతీయ స్థాయి విజేతలైన మావిద్యార్థుల బృందానికి రూ. 1,00,000/-ల నగదు బహుమతిగాను అలాగే మెంటర్ సీనియర్. అ.ప్రో.విధేయరాజ్‌కు ప్రోత్సాహక బహుమతిగా ఒక నెల జీతం ప్రకటించారు. క్యాంపస్ డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ డా.ఎం.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో రూపొందించిన రైతు నేస్తం "స్మార్ట్ ఇరిగేషన్ సిస్టమ్" (యూసింగ్ ఆర్డినో & జి.ఎస్.ఎమ్.మోడ్యూల్) పేరిట ఆవిష్కరించిన ప్రాజెక్టు కు దేశంలో గల అనేక ప్రతిష్టాత్మకమైన కళాశాలల నుండి విచ్చేసిన విద్యార్థులు రూపొందించిన ప్రోజెక్టుల తో పోటీ పడి జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి కైవసం చేసుకోవడం ఎంతో గర్వించ తగ్గ విషయమని అన్నారు. విభాగాధి కారిణి జి.శ్రీదేవి మాట్లాడుతూ తమ ఇ.సి.ఇ విద్యార్థులు జాతీయ స్థాయి అవార్డు పొందడం ఆనందదాయకం అని రానున్న రోజులలో మరిన్నిజాతీయ స్థాయి అవార్డులు పొందడానికి ఈ అవార్డు ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుందని,ఈవిద్యార్థి బృందం భావి ఇంజనీర్లకు ఆదర్శంగా నిలుస్తారనడంలో సందేహం లేదని అన్నారు. ఈ సందర్భంగా ప్రోత్సహించిన విభాగాధి కారిణి జి.శ్రీదేవిని, సీనియర్. అ.ప్రో.విధేయరాజ్ ను విద్యార్థులు గాయత్రిహరిప్రియ, శ్రావణి, దీవెన, నిధిశ్రీ, టెక్నిషియన్ విన్నీ విక్టర్‌లను చైర్మన్ డా.నల్లమిల్లి శేషారెడ్డి, వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ డా. ఎం.శ్రీనివాసరెడ్డి, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్. డా.టి.కె.రామకృష్ణారావు, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆదిరెడ్డి రమేష్, వైస్ ప్రిన్సిపాల్స్, వివిద విభాగాధిపతులు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

ఆటో డ్రైవర్లకు అవగాహనా సదస్సు

- ఒకటవ పట్టణ ఎస్సై అలీఖాన్



కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : ఆటోడ్రైవర్లు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించి ఉండాలని కాకినాడ ఒకటవ పట్టణ ఎస్ఐ అలీఖాన్ అన్నారు. గురువారం కాకినాడ నగరం జిల్లాపరిషత్ సెంటర్ వద్ద ఎస్పీ విశాల్ గున్నీ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ డీఎస్పీ సత్యనారాయణ సూచనలతో ఒకటవ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ అలీఖాన్ ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని, పరిమితికి మించి స్కూలు పిల్లలను ఎక్కించ వద్దని అటువంటి వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ఆటో నిలుపవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదు అని ఆయన సూచించారు. ఆటో డ్రైవర్లు ప్యాసింజర్లను డ్రైవర్ కు ఇటు,అటు కూర్చోబెట్ట వద్దని అలా కూర్చోవడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. ప్రతి ఒక్కరు ఆటోకి సంబంధించిన రికార్డును కూడా ఉంచుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు కొన్ని సమస్యలను ఎస్సై దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై స్పందించిన ఎస్సై ఉన్నతాధికారులకు తమ సమస్యలను వివరించి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్స్, ఆటో యూనియన్ ప్రెసిడెంట్‌లు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



బిసి సెల్ ఉపాధ్యక్షుడిగా దొమ్మేటి శ్రీనివాస్

నియామక పత్రం అందచేసిన వైసిపి నేతలు



కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం సిటీ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం బిసి సెల్ నగర ఉపాధ్యక్షుడిగా దొమ్మేటి శ్రీనివాస్‌ను నియమించారు. ఈ మేరకు స్థానిక జాంపేటలో ఉన్న వైకాపా కార్యాలయంలో నగర బిసి సెల్ అధ్యక్షుడు మజ్జి అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దొమ్మేటికి ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్, సిటీ కో ఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు, సిజిసి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, నగర అధ్యక్షుడు నందెపు శ్రీనివాస్, మాజీ ఫ్లోర్ లీడర్ పోలు విజయలక్ష్మి, నగర అధ్యక్షుడు మార్తి లక్ష్మి, పార్టీ శ్రేణుల సమక్షంలో నియామక పత్రం అందచేసారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి వైసిపి బలోపేతానికి కృషిచేస్తామని దొమ్మేటి శ్రీనివాస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కట్టా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పదవి కాపాడుకోవడానికే శివాజీ వ్యాఖ్యలు



కోస్తా ఎన్ కౌంటర్, అంబాజీపేట : రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిటీ చైర్మన్ కారెం శివాజీ వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు తన ఉనికి చాటుకోవడానికేనని నియోజకవర్గ కో ఆర్డినేటర్ కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. బుధవారం ముక్తేశ్వరం లోని దేవి గణేష్ థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చిట్టిబాబు మాట్లాడుతూ కారెం శివాజీ ఎస్సీ ఎస్టీ చైర్మన్ గా పదవి పొందిన తరువాత ఎస్సీ ఎస్టీలకు ఒరిగిందేమీ లేదన్నారు .ఆయన హయాంలోనే ఎస్సీ ఎస్టీలపై దాడులు అధికంగా జరిగాయని బాధితులకు నష్టపరిహారం ఇప్పించడంలో కూడా శివాజీ విఫలమయ్యారన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం అయ్యాయని, ఆయన హయాంలో బ్యాక్లాగ్ పోస్టులు ఎన్ని భర్తీ చేశారో చెప్పాలన్నారు. ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయని శివాజీ అసమర్థుడని అటు వంటి వ్యక్తి జగన్ పై చేసిన వ్యాఖ్యలు ఎవరు పట్టించుకుంటారని ప్రశ్నించారు. తన పదవి కాపాడుకోవడానికే చౌకబారు ప్రకటనలు చేయడం తన పదవికే సిగ్గుచేటన్నారు .సుమారు ఏడాది కాలం పాటు జగన్ పాదయాత్ర నిర్వహించి ప్రజల మన్ననలు పొందారన్నారు .ప్రజానాయకుడు జగన్ పై చేసిన వ్యాఖ్యల పట్ల శివాజీ తీరును చిట్టిబాబు తీవ్రంగా ఖండించారు. వైఎస్సార్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను చంద్రబాబునాయుడు కాపీ కొట్టి హడావిడిగా ఎన్నికల జిమ్మిక్కులు చేస్తున్నాడని దుయ్యబట్టారు .గురువారం నుండి పది రోజుల పాటు రోజుకు రెండు గ్రామాల చొప్పున ఇంటింటి కార్యక్రమం నిర్వహించి చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామన్నారు .ఈసమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు మట్టపర్తి శ్రీనివాస్ మిండగుదటి మోహన్ ఎంపిటిసి గన్నవరపు శ్రీనివాస్ బడుగు దుర్గా కుడుపూడి విద్యాసాగర్ గౌరవ కడలి భూపతి పినిపే ఉమా మహేశ్వరరావు కనకరాజు మట్టపర్తి రామారావు మాగాపు సత్యనారాయణ కె.వెంకటేశ్వరరావు పండు తదితరులు పాల్గొన్నారు.

ప్రవీణ్‌కు సత్కారం



కోస్తాఎన్‌కౌంటర్, అమలాపురం : ఇటీవల న్యూఢిల్లీకి చెందిన హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియాచే రాష్ట్రీయ సేవారత్న అవార్డు అందుకున్న అమలాపురం శ్రీవెంకటేశ్వరా కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ మరియు పిజి కళాశాల వైస్‌చైర్మన్ కరాటం ప్రవీణ్‌ను అమలాపురం వెంకటేశ్వరా కళాశాల యాజమాన్యం బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెవిఆర్ఎన్.నరసింహారావు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవగా భావించి అనారోగ్యంతో బాధపడుతున్న అనాధలు, వికలాంగులు, వృద్ధులకు అతి చిన్న వయసులోన్నే హితోధికంగా సాయం చేస్తున్న ప్రవీణ్‌కు అవార్డు రావడం నిజమైన సేవకు గుర్తింపు అని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సన్మాన సభలో ప్రిన్సిపాల్ కెఎస్‌విఎన్.మనోహర్‌తో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అవార్డు గ్రహీత ప్రవీణ్‌కు దుశ్శాలువా కప్పి పూలమాలతో సన్మానించి మెమోంటోను అందచేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు వై.వరప్రసాద్, సిహెచ్ షద్రక్, సిహెచ్.జాన్‌పాల్, కె.సూరిబాబు, బి.శ్రీనివాస్, ఎం.వర్ధన్, ఎస్.సంసోను, కె.వెంకటేష్, సిహెచ్.సతీష్, ఎన్.పృథ్వీరాజ్, కె.శివ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జయహో బీసీ ఏర్పాట్ల పరిశీలన

కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం : రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఈ నెల 27వ తేదీన జరగనున్న జయహెూ బీసీ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఆదిరెడ్డి వాసు ఇతర నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బారీ కేడ్లు, వేదిక, సౌండ్ సిస్టమ్స్, పార్కింగ్ ప్రాంతాలు తదితర ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే వచ్చే ప్రజలకు మంచి నీటి సౌకర్యం కల్పిచడం, ఆహారం తదితర అంశాలపై



చర్చించారు. కార్యక్రమానికి వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదిరెడ్డి వాసు ఈ సందర్భంగా సూచించారు. సుమారు 1500 ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీని నగరంలో నిర్వహించాలన్నారు. అందుకు తగిన ఏర్పాట్లను త్వరిత గతిన చేయాలన్నారు. శాప్ డైరెక్టర్ యర్రా వేణు గోపాలరాయుడు, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, కార్పొరేటర్ కడిలి రామకృష్ణ, గంగుమళ్ల సత్యనారాయణ, సంపత్, బుడ్డిగ రాధ, ఉప్పులూరి జానకీరామయ్య తదితరులు జయహెూ బీసీ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించిన వారిలో ఉన్నారు.

గౌడ, శెట్టిబలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



కోస్తా ఎన్ కౌంటర్, రాజమహేంద్రవరం : గౌడ, శెట్టిబలిజ, ఈడిగ, శ్రీశయన, యాత కులస్తులందరికి కలిపి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని గౌడ, శెట్టిబలిజ, ఈడిగ, శ్రీశయన, యాత సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేయాలని నాయకులు నిర్ణయించారు. ఈ నెల 27వ తేదీన రాజమహేంద్రవరంలో జయహోబిసి సదస్సు జరుగుతున్న నేపధ్యంలో 13 జిల్లాల నుండి సంఘం ప్రతినిధులు 500 మంది వరకు అమరావతిలో గురువారం సమావేశమయ్యారు. ముఖ్యమంత్రిని కలిసేముందు వారంతా కొనకళ్ల నారాయణ అధ్యక్షతన సమావేశమయ్యారు. గౌడ, శెట్టిబలిజ, ఈడిగ, శ్రీశయన, యాత కులస్తులందరికి కలిపి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరడంతో పాటుగా పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని, జయహోబిసి సదస్సుకు ముందుగానే ప్రభుత్వం నుండి సానుకూల స్పందన రాబట్టే దిశగా కృషి చేయాలని సమావేశంలో ప్రసంగించిన నాయకులు కోరారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపి స్థానాల్లో తమ సామాజికవర్గం వారికి ప్రాధాన్యత ఇస్తూ టికెట్‌లు ఇవ్వాలని కూడా కోరాలని పలువురు నాయకులు సమావేశంలో ప్రస్తావించారు. మంత్రి పితాని సత్యనారాయణ, నాయకులు కె.ఇ.ప్రభాకరరావు, ఎమ్మెల్సీ అంగర రామ్మోహనరావు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి, తూర్పు గోదావరి జిల్లా కమిటీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాలిక శ్రీను, ఆర్యాపురం బ్యాంక్ డైరెక్టర్ సూరంపూడి శ్రీహరి, గౌడ,శెట్టిబలిజ సంఘం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు రెడ్డి రామపళ్లంరాజు, గౌడ,శెట్టిబలిజ సంఘం రాజమహేంద్రవరం నగర కమిటీ అధ్యక్షుడు రెడ్డి రాజు, సంఘం నాయకులు పెచ్చేటి చంద్రమౌళి, పెచ్చేటి విజయలక్ష్మి, వీర బాబు, కర్రి గోపాలకృష్ణ, గుత్తుల రామచంద్రరావు, గుత్తుల దుర్గారావు, గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కట్టా సూర్యనారాయణ, వాసంశెట్టి చిట్టిబాబు, పితాని శ్రీను, టిడిపి బిసిసెల్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు గుత్తుల రమణ, గుడా డైరెక్టర్ గుబ్బల రవి, పిన్నింటి ఏకబాబు, లంకా శ్రీను, మార్గాని చంటిబాబు, బుద్దిగ రవి, బుద్దిగ గోపాలకృష్ణ, గుత్తుల హరిప్రసాద్, చింతపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐగా గుర్రయ్య బాధ్యతలు స్వీకరణ



కోస్తా ఎన్ కౌంటర్, ఆకివీడు : ఆకివీడు ఎస్ ఐ కె గుర్రయ్య బుధవారం సాయంత్రం భాద్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఆకివీడు ఎస్ ఐ గా పని చేసిన కే సుధాకర రెడ్డి సాధారణ బదిలీపై అత్తిలి వెళ్ళటంతో ఖాళీ ఏర్పడింది. ఎస్ ఐ గుర్రయ్య ఏలూరు నుండి, ఆకివీడు స్టేషన్ కు వచ్చారు. గతంలో పెంట పాడు, మొగల్తూరు, తడికలపుడి లలో విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకివీడు లొ ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంది అని, ప్రజలు, షాపులు యజమానులు సహరించలని కోరారు.

పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత








కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకర సమాజం అవిష్కృతం అవుతుందని కొవ్వాడ గ్రామపంచాయతీ కార్యదర్శి బి గోవిందరాజులు అన్నారు. గురువారం కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ గ్రామంలో డబుల్ డస్ట్ బిన్ లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ గ్రామంలో తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు డస్ట్ బిన్ లను పంపిణీ చేస్తున్నామన్నారు. ఇప్పటికే నగరాల్లో, పట్టణాల్లో అమల్లో ఉన్న ఈ విధానాన్ని గ్రామాల్లో సైతం అమలు చేస్తున్నామన్నారు. ఫిబ్రవరి ఒకటో తారీకు నుంచి ప్రతి ఒక్కరు తడి పొడి చెత్త వేరుగా వేయాలన్నారు. పంచాయతీ ఏర్పాటు చేసిన గ్రీన్ అంబాసిడర్ లు ఇంటింటికి వచ్చి తడి పొడి చెత్తను సేకరిస్తారని స్పష్టం చేశారు.ప్రజలు ఈ కార్యక్రమానికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. సందర్భంగా గ్రామంలో 3 వేల డస్ట్ బిన్ లను అందజేశామన్నారు.

రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా స్థాయి భక్తి గీతాల పోటీలు



కోస్తా ఎన్‌కౌంటర్, ఆకివీడు : విద్యార్థులలో భక్తి భావం పెంపొందించే లక్ష్యంతో, నెల్లి కృష్ణ మూర్తి, శ్రీమతి సూర్య కాంతం, మెమోరియల్ పచ్చిమ గోదావరి జిల్లా స్థాయి భక్తి గీతాల పోటీలు, స్థానిక 'ఎస్'టర్నింగ్ వద్ద గల సాయి బాబా ఆలయం వద్ద నిర్వహిస్తున్నామని, నిర్వాహకులు, నెల్లి సతీష్ తెలిపారు. సతీష్ మాట్లాడుతూ 69వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా 26వ తేదీ శనివారం మధ్యాహ్నం జిల్లా స్థాయి భక్తి పాటల పోటీలు నిర్వహిం స్తున్న మాన్నరు. అనంతరం, ప్రథమ, ద్వితీయ, త ృతీయ, బహుమతులు అందజే స్తమన్నరు. బలోత్సవకమిటీ,1989బి90 పదవ తరగతి విద్యార్థులు, యూత్ హాస్టల్స్, పాలకొల్లు శేఖల సహకారంతో నిర్వహిస్తున్నామని చెప్పారు.

శ్రీ కుసుమ హరనాథ 80వ వార్సికోత్సవ నామ

ఏకాహ-లీలా కల్యాణమహోత్సవాలు



కోస్తా ఎన్ కౌంటర్, ఆకివీడు : ఆకివీడు శ్రీ అర్యవైశ్య కల్యాణమందిరం నందు జనవరి 26, 27 శని, ఆది వారం జరుగునని శ్రీ కుసుమ హరనాథ భక్తబృంద నిర్వహకులు శ్రీ కాకర్ల కుసుమ హరదాస్ తెలిపారు. గత 30సం నుంచి ఆకివీడు లో మా తండ్రి గారు కాకర్ల వెంకట రత్నం ప్రారంభించారు అని అప్పటి నుంచి ఇప్పటివరకు చెస్థున్నాము అని హరదాస్ తెలిపారు. జనవరి 26న "జయహరనాథ జయ కుసుమ కుమారి జయ "అఖండనామ ఏకహం "జరుగునని జనవరి 27 న శ్రీ కుసుమ హరనాదుల లీలా కల్యాణమహొాత్సవం జరుగునని ఇతర ప్రాంతాల నుంచి భక్త బృందాలు పాల్గొంటారు అని నిర్వాహకులు గొంట్లా సుబ్బరావు, కారుమురి జగధిశ్వరావు బ్రదర్స్ తెలియజేశారు.

బాబు గారు.. రిజర్వేషన్ డ్రామా

- అధికారం కోసం కులాల మధ్య చిచ్చు



కోస్తా ఎన్‌కౌంటర్, సర్పవరం : రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజ కీయ చరిత్రలో ఎన్నడు, ఏ నాయకుడు చేయ ని దిగజారుడు తనానికి ఒడిగడుతున్నారు వైసిపి కాకినాడ కోఆర్డినేటర్, మాజీ శాసన సభ్యులు కురసాల కన్నబాబు తీవ్రస్థాయిలో ఆరోపించారు. కాపులకులప్రత్యేక రిజర్వేషన్ కల్పిస్తామని నమ్మించి మోసం చేశారన్నారు. ఇప్పటివరకు కాపు రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లును కేంద్ర కేబినెట్ కు పంపించిన దాఖలాలు లేవన్నారు. సున్నితమైన అంశాలను రాజకీయాలకు ఉపయోగించుకుంటూ ఓటు బ్యాంకు కొల్లగొట్టాలని చంద్రబాబు ఆలోచిస్తున్నారన్నారు. వెనుకబడిన అగ్రకులాలకు కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ కల్పిస్తే దానిలో 5 శాతాన్ని కాపులకు ఇవ్వడం ద్వారా ఇప్పటివరకు కాపులకు ఎటువంటి రిజర్వేషన్ పొందలేదన్న విషయం తేటతెల్లమైంది అన్నారు. కేవలం కాపులను మోస పుచ్చేం దుకు ఇప్పటివరకు రిజర్వేషన్ డ్రామా ఆడారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అందరికోసం అమలు చేసిన ఈ బిసి రిజర్వేషన్ కేవలం కొన్ని వర్గాలకే పరిమితం చేయడం పట్ల కులాల మధ్య చిచ్చు రేపు నట్లవుతుంది అన్నారు. వైసిపి ఎన్నికల్లో ప్రచారం చేస్తున్న నవరత్నాలను కాపీ కొట్టి కొన్నింటిని ఇప్పటికే అమలు చేసి వైసీపీ బాటలో చంద్రబాబు నడుస్తున్నారన్నారు. ఎన్నికలు అయిన తర్వాత ఇచ్చే హామీలను అని భయంతో ప్రతిపక్షాలు మేనిఫెస్టోను చేయడం మన్నారు. ఈనెల రాజమండ్రిలో నిర్వహించే జై హొ బిసి కార్యక్రమం ఒక ఎన్నికల తంతుగా అభివర్ణించారు.2014 ఎన్నికల్లో బీసీల కోసం ప్రకటించిన మేనిఫెస్టోను బయట పెడితే చంద్రబాబు బీసీలకు చేసిన మోసం బట్టబయలవుతుందన్నారు. ఇప్పటికైనా ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తి పలకాలన్నారు. ఈ సమావేశంలో మండలం అధ్యక్షుడు నురు కుర్తి రామక ృష్ణ, జంగా గగారిన్, తదితరులు పాల్గొన్నారు.

ఇంధనం పొదుపు లో జాగ్రత్తలు వహించాలి



కోస్తాఎన్‌కౌంటర్, భీమవరం : భీమవరం పట్టణంలో స్థానిక ఆర్టీసీ డిపో దగ్గర ఆర్టీసీ డిఎం గిరిధర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంధ్ర రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు చేపట్టిన ఇంధన పొదుపు మాస ఉత్సవాల్లో భాగంగా ఆర్టీసీ గ్యారేజ్ లో సభ నిర్వహించారు ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జీ రాఘ వేంద్ర వన్ టౌన్ ఎస్ఐ డి హరిక ృష్ణ ప్రముఖ న్యాయవాది బి. త్రిమూర్తులు ముఖ్య అతిథులుగా పాల్గొని గత ఏడాది ఇంధన పొదుపు లో గెలుపొందిన డ్రైవర్లకు సత్కారం అందించారు ఈ సందర్భంగా డిపో మేనేజర్ గిరిధర్ కుమార్ మాట్లాడుతూ జనవరి 2019 సంవత్సరం 16 వా తారీకు నుం డి ఫిబ్రవరి 15వ తారీఖు దాకా ఇంధన పొదుపు మాసోత్సవాలు జరుగుతాయని గతంలో కంటే ఈ ఏడాది ఏపీఎస్ఆర్టీసీ కి ఎక్కువ ఫలితాలు చూపించాలని ప్రతి ఒక్కరు ఇంధన పొదుపు విషయంలో బాధ్యతగా విధులను నిర్వర్తించాలని ఆయన కోరారు వన్ టౌన్ ఎస్ఐ డి హరిక ృష్ణ మాట్లాడుతూ నేను కొత్తగా భీమవరం ఎస్సైగా చార్జి తీసుకొని ఆర్టీసీ డిఎం గిరిధరరావు పిలుపుమేరకు ఈ కార్యక్రమానికి విచ్చేశానని ఏపీఎస్ఆర్టీసీ అభివ ృద్ధికి అందరూ కష్టపడి పనిచేయాలని నష్టాల బాటలో ఉన్న ఆర్టీసీని లాభాల బాటలో తీసుకెళ్లే విధంగా ఈ ఇంధన పొదుపు విషయంలో అందరూ బాధ్యతగా విధులు నిర్వహిస్తూ అభివ ృద్ధి పదానికి త్వర పడాలని ఆయన అన్నారు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మనం ప్రయాణించే చోట సిగ్నల్స్ వద్ద టైం పట్టే సమయంలో సెల్ఫ్ ఆపుకొని సమయ సందర్భాలను బట్టి మన వాహనాలు నడుపు కోవాలని తద్వారా ఇంధనం పొదుపు చేసే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరు అవగాహనతో విధులు నిర్వహించాలని ఆయన కోరారు అనంతరం ఇంధన పొదుపు కార్యక్రమంలో గెలుపొందిన డ్రైవర్లకు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది వివిధ సంఘ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

వన్ టౌన్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన హరికృష్ణ



కోస్తాఎన్‌కౌంటర్, భీమవరం : భీమవరం పట్టణంలో ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లు లో నూతనంగా యస్ ఐ గా చేపట్టిన డీ హరిక ృష్ణ గతంలో గణపవరం ఎస్సైగా విధులు నిర్వహించి బదిలీపై భీమవరం వచ్చారు ఈ సందర్భంగా కోస్తా ఎన్కొంటర్ ప్రతినిధితో మాట్లాడారు భీమ వరం పట్టణ శాంతిభద్రతలను కాపాడుతానని ఎక్కువ యువత చెడు సావాసాలు పట్టి పాడై పోతున్నారని అందమైన భవిష్యత్తును చేతులారా పాడు చేసుకుంటున్నారని కొట్లాటకు దౌర్జన్యాలకు వెళ్లకూడదని యువత అంతా మంచి మార్గంలో నడవాలని ఆయన సూచించారు మా పై అధికారుల ఆదేశాల మేరకు ట్రాఫిక్ పై ద ృష్టి పెడతామని భీమవరం పట్టణ ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేరుగా కల వచ్చాని ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని అన్నారు.




ఇతని పేరు.. గంగిరెడ్డి శ్రీను బాబు. అంగవైకల్యంతో బాధ పడుతున్నాడు. ఊరు గొల్లప్రోలు మండలం చేబ్రోలు. ఇతనికి 2011 లో కాకినాడ ఆర్‌టిసి కాంప్లెక్స్ రైతు బజారులో జేసి ఎ.బాబు ఒక షాపును కేటాయించారు. 2016 లో ఇక్కడ ఎస్టేట్ ఆఫీసర్‌గా పనిచేసిన గోవింద రాజులు (ప్రస్తుతం రాజమండ్రి గణేష్‌చౌక్ రైతు బజారు ఎస్టేట్ ఆఫీసర్) శ్రీనుబాబును మోసం చేసినట్లు ఆరోపణ. రూ.50వేలు తీసుకుని షాపు ఇవ్వకుండా మోసం చేసాడని గురువారం రాజమండ్రి గణేష్‌చౌక్ రైతు బజారు వద్ద ఆందోళన చేస్తున్న శ్రీనుబాబు.

పూర్తి కథనం రేపటి సంచికలో...

ఓటు హక్కును అమ్ముకోవద్దు!

- 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా..



కోస్తాఎన్‌కౌంటర్, కాకినాడ రూరల్ : ప్రజాస్వామ్య దేశాలలో ఓటర్లచే ప్రజాప్రతినిధులను ఎన్నుకొను ప్రక్రియనే ఎన్నికల వ్యవస్థగా పిలువబడుతుంది.ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో స్వాతంత్ర్యం నుంచే ఎన్నికల ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకునే ప్రక్రియ మొదలైంది.అప్పటినుంచే ప్రజాస్వామ్య విలువలకు గట్టిగా పునాదులు పడ్డాయి.ఈ ఎన్నికలు నిర్వహించుటకు భారత ఎన్నికల కమీషను ఉంది. ఈ కమీషను రాజకీయ పార్టీలకొరకు ఎన్నికల నియమావళిని రూపొందిస్తుంది. ఎన్నికల ఫలితాలను ప్రకటించి కేంద్ర లేక రాష్ట్ర శాసనాధికారికి జాబితా సమర్పిస్తుంది. ఈ విధానం ద్వారా కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయుటకు మార్గం సుగమం అవుతుంది.1950 జనవరి 25వ తేదీన భారత ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దీన్ని స్ఫురణకు తెచ్చేలా.. ఓటు హక్కు విలువను చాటి చెప్పేలా ఈ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

ఎన్నికల విధానం...

ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరగాలంటే, దాదాపు ఎన్నికల తతంగం సుమారు రెండు, మూడు నెలలు కాలం పాటు జరుగుతుంది. అవసరమైతే ఇంకొన్నాళ్ళు ఎక్కువ తీసుకోవచ్చు. ఓటర్ల నమోదు కార్యక్రమం, ఓటర్ల జాబితా తయారీ, ఓటర్ల జాబితా సవరణలు, క్లెయిములు వగైరా సాధారణ కార్యక్రమాలు జరుగుతాయి. భారత రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కు ఓటు హక్కు, 18 సంవత్సరాలు నిండిన ప్రతీ భారత పౌరుడు ఓటు హక్కు కలిగి వుంటాడు. ఓటర్ల జాబితాలో తమ పేర్లను చేర్చుట, ఓటు హక్కు పొందుట ప్రతీ భారత పౌరుని హక్కు మరియు విధి. సాధారణంగా, ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభానికి ఓ వారం రోజుల ముందు నుంచే కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమం ప్రారంభం అవుతుంది.

ఎన్నికల (పోలింగ్) రోజు

ఎన్నికల కేంద్రాలుగా, ప్రభుత్వ భవనాలను, పాఠశాలలను, కళాశాల భవనాలను ఉపయోగిస్తారు. ప్రతి గ్రామంలో, పట్టణాలలోనూ పాఠశాలలు ప్రజలకు అందుబాటులో వుంటాయి గనుక వీటిని పోలింగు కేంద్రాలుగా ఉపయోగిస్తారు. పోలింగు రోజున మద్యపాన దుకాణాలను మూసివేస్తారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలకు, పాఠశాలలకు శెలవు ప్రకటిస్తారు. ప్రజలందరూ ఎన్నికలలో పాల్గొనే విధంగా ప్రజలకు పిలుపునిస్తారు. పోలింగు కొరకు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు ఉపయోగిస్తారు. పోలింగు అయిన తరువాత, ఈ మెషిన్లను అత్యంత జాగరూకతతో భద్రపరుస్తారు. పోలింగు రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పోలీసువారి సహాయ సహకారాలు వుంటాయి. దొంగఓట్లు పోలవకుండా బూత్ ఆక్రమణలు లాంటి చర్యలు జరగకుండా చూస్తారు. ప్రజలందరూ ఈ ప్రక్రియ సజావుగా సాగేందుకు సహకారాన్ని అందిస్తారు. పోలింగ్ బూత్‌లలో పోలింగు సిబ్బందిగా ప్రభుత్వ ఉద్యోగులను, ఉపాధ్యాయులను నియమించి వారి సేవలను పొందుతారు. పోలింగ్ రోజు 144 సెక్షను ప్రయోగించి.. ప్రజలు ఎక్కువ మంది ఒకే చోట గుమిగూడకుండా చూస్తారు.

ఓటరు లారా మేల్కొండి..

ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యంలో కీలకమైన బ్రహ్మాస్త్రం. ఈ ఓటును ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులకు పలావు ప్యాకెట్లకు, ఒకరోజు మద్యానికి తాకట్టు పెట్టి ప్రజాస్వామ్యానికి అన్యాయం చేసే నాయకులను ఎన్నుకోవడం జరుగుతుంది. కానీ అలాంటి ఓటును రాజకీయ ఒత్తిళ్లకు, వివిధ రకాల ప్రలోభాలకు లోను కాకుండా సరైన ప్రజాస్వామ్యాన్ని పాలించే నాయకులను ఎన్నుకుంటే దేశం బాగుపడుతుంది. ప్రతీ ఒక్కరు ఓటు హక్కు విలువను తెలుసుకొని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి.





ఓఎన్‌జిసిలో సిఎస్ 137 క్యూరీ మిస్టరీ-2

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా నుంచి సుమారు రూ.118 కోట్లవిలువైన భారీ వాహనంలో..కంటైనర్‌లో భద్ర పరిచి ఈ పరికరాన్ని రవాణా చేస్తున్నట్లు ఒఎన్‌జిసి అధికారులు చెప్పుకొచ్చారు. కలిదిండిలో రహదారిపై ఉన్న స్పీడు బ్రేకర్లను దాటి ప్రత్యేక వాహనం వెళ్తున్న సమయంలో వెనుక ట్రాలీ లాంటి మరో వాహనంలో ఉన్న రేడియో ధార్మిక పరికరం సిఎస్ 137 ఎగిరి రోడ్డు పక్కనే పడినట్లు చెబుతున్నారు. దీన్ని ఒక వ్యక్తి ట్రాక్టర్ జాకీగా భావించి సమీపంలోని వీరయ్య పాత సామాన్ల దుకాణంలో విక్రయించినట్లు రాజమండ్రి ఎస్‌పి షిమోషి బాజ్‌పాయి బుధవారం మీడియా ప్రతినిధుల సమావేశంలో వెల్లడించడం గమనార్హం. కేజీ రూ. 20 చొప్పున 27 కేజీలకు రూ. 540లు వీరయ్య భార్య ఇవ్వడంతో సదరు వ్యక్తి ఆ సొమ్ము తీసుకుని వెళ్ళినట్లు చెబుతున్నారు. అయితే ఇక్కడ ఆ వ్యక్తి ఎవరన్నది తేలాల్సి ఉంది. ఈ కథనం అంత నమ్మసఖ్యంగా కూడా కనిపించడం లేదు. చమురు ఉత్పత్తుల వెలికితీతలో ఎంతో కీలకంగా ఉపయోగపడే ఈ రేడియో ధార్మిక పరికరం సిఎస్ 137 క్యూరీ విషయంలో తీవ్ర నిర్లక్ష్యాన్నే ప్రదర్శించినట్లు తెలుస్తోంది. మీడియా ప్రతినిధుల సమావేశంలో బిఎం శేఖర్ సహా ఇతర అధికారులు సిఎస్ 137ను ఎంతో కీలకమైనదిగా చెబుతూనే దాన్ని తెరిచే కీ తమ వద్ద మాత్రమే ఉందని చెప్పుకొచ్చారు. అంతటి కీలకమైన పరికరం రవాణా సమయంలో స్పీడు బ్రేకర్ల వద్ద పడిపోయే స్థితిలో ఎలా రవాణా చేసారో వారే చెప్పాలి. ఒకపక్క భారీ కంటైనర్‌లో తరలిస్తున్నట్లు చెబుతున్నప్పుడు ఈ పరికరం ఎలా రోడ్డుపై పడుతుందో అర్థం కాని విషయంగా మారింది. ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా ఉండే పదార్థాలను రవాణా చేసేటప్పుడు ఒఎన్‌జిసిలో అవసరమైన జాగ్రత్తలు పాటిస్తున్నారా?అసలు నిఘా ఏ మేరకు ఉంది అన్న విషయాలు తేలాల్సి ఉంది. ఏది ఏమైనప్పటికీ సిఎస్ 137 క్యూరీ మాయం వెనుక ఇంటి దొంగల హస్తం ఉందన్న వాదన వినిపిస్తోంది. జిల్లాలో అధికశాతం లభించే చమురు ఉత్పత్తులను వెలికి తీసి, గోదావరి జిల్లాలలోని సహజ వనరులను ఉపయోగించుకుంటున్న ఒఎన్‌జిసి వంటి సంస్థలు స్థానిక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడడం ఎంత వరకు సమంజమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఎన్ఐఎ, సిబిఐ దర్యాప్తు అవసరం

ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఒఎన్‌జిసిలో కోట్లాది రూపాయల విలువైన,ప్రమాదకరమైన పరికరాలు, వస్తువులు వినియోగిస్తూ ఉంటారు. అయితే ఈ వస్తువులను కొందరు ఇంటి దొంగలు పక్కదారి పట్టించి సొమ్ములు చేసుకుంఉన్నారన్న ఆరోపణలు ఎంతో కాలంగా ఉన్నాయి. సహజంగా సిఎస్ 137 క్యూరీ రేడియో ధార్మిక పరికరం మాయం వెనుక ఒఎన్‌జిసి లోనే ఇంటి దొంగల హస్తం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై విశ్వశ్యామలం సామాజిక సేవా సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు సింహాద్రి కోటిలింగేశ్వరరావు, టేకి సురేష్ తదితరులు ప్రధాన మంత్రి కార్యాలయానికి ఫిర్యాదు చేసారు. ఎన్ఐఎ, సిబిఐ దర్యాప్తుకు డిమాండ్ చేస్తున్నారు.

ట్రాక్టర్లకు వెహికల్ ట్యాక్స్ రద్దు పట్ల హర్షం



కోస్తాఎన్‌కౌంటర్, బిక్కవోలు : బిక్కవోలులో ట్రాక్టర్లు కలిగినటువంటి రైతులు వెహికిల్ టాక్స్ ను రద్దుపరచినందుకు కృతజ్ఞతతో నిర్వహించిన ట్రాక్టర్లు ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామక ృష్ణారెడ్డి గారు, మాజీ ఎఎంసి చైర్మన్ నాగేశ్వరరావు గారు, అన్నవరం దేవస్థానం మెంబర్ దేవానందరెడ్డి గారు,ఎంపీపీ వేణమ్మ గారు, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి గారు, బిక్కవోలు పిహెచ్‌సి చైర్మన్ సురేష్ రెడ్డి గారు,ఆత్మ కమిటీ చైర్మన్ అబ్బాయి గారు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, మండల & గ్రామ నాయకులు పాల్గోన్నారు.

Printed, Published and Owned by **Jillella Kaladhara Babu,** Published at D.No. 4-15 Subbaraopeta, Rajahmundry, PIN CODE :533103, East Godavari District, Andhra Pradesh and Printed at Neo Press D.No.6-84, Saibaba Puntha Road, Hukumpet, Rajahmundry, PIN CODE :533103, East Godavari District. Andhra Pradesh. Editor : **Jillella Kaladhara Babu**, RNI No. 74435/2016. Ph. 8919754345. Email : costaencounter@gmail.com. AP POSTAL H/RMY/101/2018-20